ఇబ్బందులు లేకుండా బస్సులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఈ నెల 18న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కనిగిరి డిపో మేనేజర్ సుందర్‌రావును అసిస్టెంట్ మేనేజర్ భ్రమరాంబకు మంగళవారం నారాయణస్వామి దేవస్థానంకు విచ్చేసిన వీరికి దేవస్థానం చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి వినతిపత్రం అందజేయడం జరిగింది. దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ మహాశివరాత్రి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసి అధికారులు ప్రత్యేక పాయింట్లను ఏర్పాటు చేసుకొని ఇబ్బందుల తలెత్తకుండా చూడాలని కోరారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-పామూరు: ఈ నెల 26వ తేదీన ఒంగోలు లోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జరుగు ముస్లింల ఆత్మీయ సమావేశమును విజయవంతం చేయాలని ముస్లిం సంక్షేమ సంఘం కనిగిరి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు షేక్ హాజీ గౌస్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం స్థానిక ముస్లిం సంక్షేమ సంఘం కార్యాలయంలో జాగో ముస్లిం చలో ఒంగోలు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హుస్సేన్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్, షేక్ ఖాదర్ బాషా (ఖజి) పామూరు మండల అధ్యక్షులు షేక్ సలీం, మండల ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని, పామూరు పట్టణ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా (లిబర్టీ), మండల వర్కర్స్ అధ్యక్షులు షేక్ సుభాని షేక్ సలాం, ఖజామోదీన్ పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడం అభినందనీయం

విశాలాంధ్ర-ముండ్లమూరు : సేవాగుణంతో పేద నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ వారిని ఆదుకోవడం అభినందనీయమని శ్రీ షిరిడి సాయి గానగ మందిరం ట్రస్ట్ చైర్మన్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గుమ్మడిల్లి వెంకటరావు అన్నారు. మండలంలోని పసుపుగల్లు ఎస్సీ కాలనీలో పక్షవాతంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉన్నవారిని గుర్తించి తనకు ఉన్నంతలోనే వారికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తాళ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పొట్లూరు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆ కాలనీకి వెళ్లి పలువురికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు దుస్తులు దుప్పట్లు అందించారు. ఎస్సీ కాలనీవాసులు శ్రీనివాసరావును అభినందించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి వినతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎవరు ఎక్కడ ఏ పోస్టులో పనిచేస్తున్నారో అర్థం కాని పరిస్థితుల్లో గందరగోళంగా ఉన్నారని, వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సీఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జెఎస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ విజ్ఞప్తి చేస్తూ సియస్‌పురం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని, ప్రమోషన్స్ రెగ్యులర్ పద్ధతిన ఇవ్వాలని, సర్దుబాటు ప్రక్రియ నిలిపి వేసి బదిలీలు నిర్వహించాలని, 3 4 5 తరగతుల మెర్జింగ్ ప్రక్రియ నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు జి.మల్లికార్జున రాజు, వై.శ్రీవారి, బి.రవీంద్ర, హేమంత్, మధుబాబు, డి.సుబ్బరాయుడు, చెన్నయ్య, జి రామకృష్ణ, వహీద్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌సి రమణారెడ్డిని గెలిపించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ యంఎల్‌సిగా ఉద్యమ ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన ఎల్‌సి రమణారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిటిఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ పిలుపు నిచ్చారు. ఎల్‌సి రమణారెడ్డికి మద్దతునిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు సియస్‌పురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే రాజీ లేని పోరాటం చేసే సంఘాల మద్దతు ఉన్న యల్‌సి రమణారెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఉన్నత విద్యా వంతులైన రమణారెడ్డికి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిటిఏ నాయకులు యల్ ఆంథోని, ఏపీటీఎఫ్ నాయకులు జెయస్ ఆనంద్, తోట శ్రీనివాసులు, డి.సుబ్బరాయుడు, యస్ వహీద్, రవీంద్ర, హమ్మద్, ఎలికా శ్రీను, గాంధీ, జి రామకృష్ణ, చెన్నయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తడిపొడి చెత్తను వేరు చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తడి పొడి చెత్తను వేరు చేయాలని గుడిపాటిపల్లి సర్పంచ్ దంపతులు కటికల వెంకటరత్నం, రిబ్కా, సింగల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని గుడిపాటిపల్లి పంచాయతీలో తడి పొడి చెత్తలను వేరుచేసి మీకు అందజేసిన చెత్త డబ్బాలలో వేయాలని సూచించారు. చెత్త నుండి సంపదను సృష్టించేందుకుగాను మీ ఇంటి వద్దకు గ్రీన్ అంబాసిడర్లు చెత్తను సేకరించడానికి వస్తారని మీరు ఆ చెత్తను వేరుచేసి డబ్బాలలో వేసి అందించాలని ఈ క్రమంలో పరిసరాలను పరిశుభ్రతతో పాటు వ్యాధులు దూరమవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, మాజీ సర్పంచ్ ముసలయ్య అగ్రికల్చర్ అధికారి జిలాని ఇంజనీరింగ్ అసిస్టెంట్ గుల్జర్ వార్డు సభ్యులు అశోక్, సేవాదళ్ అధ్యక్షులు నల్ల బోతుల చెన్నకృష్ణయ్యచ వలంటీర్లు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఉపాధి హామీ పథకంలో మస్టర్ల నమోదు, వేతనాల విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ నుండి మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. జగనన్న లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని, ఉగాది నాటికి నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునేలా చూడాలని హౌసింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నిర్మాణ పనులలో పురోగతిని తెలిపే విధంగా ప్రతిరోజు జిల్లా కేంద్రానికి ఫోటోలు పంపాలని ఆయన చెప్పారు. లబ్ధిదారులైన స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన రుణాలు త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ అధికారులకు కలెక్టర్ చెప్పారు. లేఅవుట్ స్థాయి అధికారులు చురుగ్గా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వీసులకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలని ఆయన చెప్పారు. ఆయుష్మాన్ భారత్‌కు సంబంధించిన ఈకెవైసీని వేగంగా పూర్తి చేయా లన్నారు. జగనన్న తోడు లబ్ధిదారులకు బ్యాంకు నుంచి రుణాలను అందించడంలో అలసత్వం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ఇప్పటి వరకు అనుమతులు పొందిన నిర్మాణ పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఈ నిర్మాణ పనుల పురోగతిని తెలిపేలా ఫోటోలను కలెక్టరేట్‌కు పంపించాలన్నారు. మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు ఈ నిర్మాణాల పురోగతిని పర్య వేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న పాల వెల్లువ పథకంలో మరింత మంది పాడి రైతులు అమూల్ సంస్థకు పాలు పోసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమా వేశంలో హౌసింగ్ పీడీ పేరయ్య, సీపీఓ వెంక టేశ్వర్లు, డీఈఓ పి.రమేష్, జీఎస్ డబ్ల్యుఎస్ అధికారి ఉషారాణి, పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ బేబిరాణి, పీఈఓ పామా సుబ్బారావు పాల్గొన్నారు.

ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రణాళికాబద్ధ అధ్యయనం, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన సంతనూతలపాడులోని బాలుర రెసిడెన్సియల్ పాఠశాలను సందర్శించారు. తొలుత ఈ పాఠశాలకు భూమిని దానం చేసిన స్వర్గీయ వింగ్ కమాండర్ ఎస్‌వి ప్రసాద్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి విద్యార్థు లను ఉద్దేశించి ప్రసంగించారు. 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సంభాషించారు. జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగడానికి విద్యార్థి దశ నుంచే ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి అనంతరం విద్యార్థులకు అందుబాటులో ఉన్న కోర్సుల గురించి ప్రతి పాఠశాలలో కెరీర్ గైడెన్స్ పేరుతో నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహనా తరగతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వింగ్ కమాండర్ ఎస్‌వి ప్రసాద్ భార్య ఇందిరా ప్రసాద్, కుమారుడు కెప్టెన్ అరుణ్ ప్రసాద్, కుమార్తె అమెరికాలో న్యాయమూర్తిగా ఉన్న ఆశా, డీఈఓ పి.రమేష్ పాల్గొన్నారు.

ఇంటి పన్ను నూరుశాతం వసూలు చేయాలి

- డీపీఓ జీవీ నారాయణరెడ్డి

విశాలాంధ్ర-దొనకొండ: ఈ నెలాఖరులోగా మండలంలో ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేయాలంటూ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) జీవీ నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని తెల్లబాడు పంచాయతీలో సిబ్బంది చేపట్టిన ఇంటి పన్ను వసూలు ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 46 శాతం మాత్రమే ఇంటి పన్ను వసూలు జరిగిందని, దీన్ని నూరు శాతంగా చేసేలా సిబ్బంది పని చేయాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, నీటి వసతులు, వీధి దీపాల నిర్వహణ మొదలైనవి నిర్వహించడానికి ఇంటి పన్నులే పంచాయతీకి ప్రధాన ఆధాయం కనుక ప్రజలందరూ ఇంటి పన్ను సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. వలంటీర్లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని, పన్ను వసూలు చేయటంలో సిబ్బంది అలసత్వం వహించరాదని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డును పరిశీలించి అక్కడి పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఈఓఆర్‌డీ ఎస్. డేవిడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ముద్దుబిడ్డ దేవకిని సన్మానించిన రియల్టర్లు

విశాలాంధ్ర-కనిగిరి : భారతదేశ వాసవి సత్రాల సముదాయ అధ్యక్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన దేవకీ వెంకటేశ్వర్లు మంగళవారం కనిగిరి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఘనంగా సన్మానించారు. సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రియాల్టర్ ఐత సుబ్బయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించి వైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చెక్క వరప్రసాద్, దేవకి శ్రీనివాసులు, బచ్చు రమేష్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి పలువురు పాల్గొన్నారు.

సకాలంలో ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలి

ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఏవీవీ కుమారి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గ్రామాల్లో పంచాయతీపన్ను బకాయిలు సకాలంలో చెల్లించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో ఏవీవీ కుమారి సూచించారు. మంగళవారం ఉప్పుగుండూరులో ఇంటి పన్ను వసూళ్ల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఇంటి పన్ను బకాయిలను ఎంపీడీవో సిబ్బందితో కలిసి వసూలు చేశారు. గ్రామ పంచాయతీకి ప్రతి ఏటా చెల్లించాల్సిన ఇంటి పన్ను గ్రామ పంచాయతీ సిబ్బంది వసూలు చేయడం జరుగుతుందన్నారు. పెండింగ్ బకాయిలు ఉన్నవారు త్వరితగతిన చెల్లించి తగిన రసీదు పొందాలన్నారు. ఇంటి పన్నులు చెల్లించి గ్రామపంచాయతీ ఆదాయం పెంపొందించుకోవాలన్నారు. పంచాయతీ సిబ్బందికి సహకరించి సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. పన్ను చెల్లింపులుపై ప్రజలకు అవగాహన కల్పించారు. వారి వెంట ఇన్చార్జి పంచాయితీ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయస్వామికి వెండి కిరీటం బహూకరణ

విశాలాంధ్ర-కనిగిరి : వీరాంజనేయ స్వామికి వెండి కిరీటాన్ని ఇస్కాన్ ఇంటర్నేషనల్ మెంబర్, మానవత వైస్ ప్రెసిడెంట్ గుత్తి శ్రీధర్ మంగళవారం బహూకరించారు. కనిగిరి బొడ్డు చావడి నుండి వెండి కిరీటి దాత గుత్తి శ్రీధర్, వాసవి సత్ర సముదాయం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లులను మేళతాళాలతో ఊరేగింపుగా దేవస్థానంలోకి ఆహ్వానించడం జరిగింది. ఆలయ ప్రధాన పూజారి రామస్వామి పంతులు శాస్త్రోక్తంగా స్వామికి కిరీట ధారణ చేశారు. ఆలయ ట్రస్టీ అధ్యక్షులు గోనుగుంట పవన్ కుమార్, సెక్రెటరీ శ్రీరామ్ క్రిష్ణ, కోశాధికారి ఓలేటి సుబ్బారావు, పేర్ల ప్రదీప్, ఒలేటి వెంకటరామయ్య, పైడిమర్రి శ్రీరాములు ఒగ్గు రాము, ఉప్పాల సుబ్బారావు, మునగ ప్రసాద్, కారం శెట్టి సత్యనారాయణ పైడిమరి కిష్టయ్య, మానవతా కమిటీ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు, సెక్రెటరీ పసుపులేటి అరుణోధర్, కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ కోమటిగుంట్ల బాబు రావు, డైరెక్టర్ తాళ్లూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండల కేంద్రంలోని పాపాయిపల్లి (హెచ్‌పీ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి జింకా వెంకటేశ్వర్లు మంగళవారం తనిఖీ చేశారు. ఆయన పాఠశాల రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాక్సెట్ అందజేత

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని క్రిష్ణంశెట్టిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో దిగువమెట్ట సర్పంచ్ అంజి నాయక్ సొంత నిధులతో చెంచు కాలనీలో టిబి వ్యాధిగ్రస్తులకు రెండు నెలలకు సరిపడా పౌష్టిక ఆహారాలకు సంబంధించిన ఫుడ్ బాక్సెట్ అందజేశారు. డాక్టర్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ చికిత్స సమయంలో, టిబి రోగులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని క్షయవ్యాధికి ప్రత్యేకమైన సమతుల్య ఆహారం మొత్తం పుష్కలంగా తీసుకోవడం ద్వారా శరీరం వ్యాధితో బాగా పోరాడటానికి మరియు పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ముంతాజ్, టీబి సూపర్వైజర్ రవి, తారక రామ్, సూపర్వైజర్ ప్రసాద్, సుబ్బమ్మ, కుమారి, ఆది భాయ్ తది తరులు పాల్గొన్నారు.

బాలికా విద్యే భవితకు నాంది

విశాలాంధ్ర - శింగరాయకొండ : బాలిక విద్య సమాజ భవితకు నాందిగా మారుతుందని అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ డైరక్టర్ కెఎస్‌ఆర్ మూర్తి అన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం మరీ ముఖ్యంగా బాలికా విద్య కొనసాగింపు కోసం, గిరిజన కాలనీల్లో బాలికలు చదువు మధ్యలో మానివేయకుండా వుండేందుకు దూర ప్రాంతాలకు వెళ్ళి విద్యను అభ్యసిస్తున్న 11మంది బాలికలకు సైకిళ్ళ పంపిణీ చేశారు. స్థానిక అసిస్ట్ కార్యాలయంలో సైకిళ్ళు విద్యార్థినులకు అందచేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ డిప్యూటీ డైరక్టర్ సుజాత, మల్లికార్జున నగర్, వీరేపల్లి పాఠశాలల ప్రదానోపాధ్యాయులు అర్రిబోయిన రాంబాబు, చెంచయ్య, నరసింహారావు విద్యార్థినులు పాల్గొన్నారు.

రోగికి రక్తదానం

విశాలాంధ్ర - శింగరాయకొండ : ఒంగోలులోని అమృత ఆసుపత్రిలో అత్యవసరంగా ఒక రోగికి రక్తం అవసరం కావడంతో జనసేన మండల అధ్యక్షులు అయినాబత్తిన రాజేష్ తక్షణం స్పందించారు. జనసైనికులను అప్పటికపుడు ఒంగోలు అమృత ఆసుపత్రికి పంపి రోగికి కావాల్సిన రక్తదానం చేసి శస్త్రచికిత్సకు ఆటంకం రాకుండా చూడగలిగారు. శింగరాయకొండకు చెందిన ఎం శ్రీనివాసరావుకు గుండె ఆపరేషన్ మంగళవారం జరగాల్సి ఉంది. అయితే తక్షణం రక్తం అవసరం కావడంతో ఒంగోలులో దొరకని పరిస్థితి ఏర్పడింది. ఈస్థితిలో అయినాబత్తిన రాజేష్ సమాచారం మేరకు శింగరాయకొండకు చెందిన కాసుల శ్రీనివాస్, బిట్రగుంటకు చెందిన మామిడిరాధాకృష్ణలు అమృత ఆసుపత్రికి వెళ్ళి రక్తదానం చేశారు.

వైఎస్సార్ జగనన్న భూసర్వే ప్రారంభం

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా మండలంలోని కంచిపల్లె గ్రామ రెవెన్యూ పరిధిలో డ్రోన్ సర్వేను గ్రామ సర్పంచ్ సోమాదుల వెంకటరాజమ్మ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, పంచాయతి సెక్రెటరీ డి జమాల్, వీఆర్ఓ పి వెంకటేశ్వర్లు, గ్రామ సర్వేయర్ డి ఖాజావలి, గ్రామపంచాయతీ వైసీపీ నాయకులు సోమాదుల కాశయ్య, సచివాలయం సిబ్బంది, వీఆర్ఎలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందరెడ్డి హత్య కేసులో సూత్రదారులను శిక్షించాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి బాబాయి వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సూత్రధారులు ఎంతటి స్థాయి వారైనా శిక్షించాలని టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం జగనాసుర రక్త చరిత్ర కరపత్రాన్ని విడుదల చేసి ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ధన మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి వివరం గోవిందయ్య, టీడీపీ మండల ప్రధానకార్యదర్శి టీ నరసింహారావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎం శ్రీనివాసరావు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు ఎన్ మాధవిలత, టీఎన్టీయుసి మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ లేదు : టీడీపీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి బాబాయి వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సూత్రధారులు, పాత్ర దారులు ఎంతటి స్థాయివారైనా కఠినంగా శిక్షించాలని మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురంలో టీడీపీ కార్యాలయంలో మంగళవారం జగనాసుర రక్త చరిత్ర కరపత్రాన్ని విడుదల చేసిన సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో సూత్రధారులు, పాత్రధారులను జాప్యం లేకుండా త్వరలోనే సీబీఐ బోనులో నిలబెట్టి శిక్షపడే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. టీడీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, సీఎస్‌పురం ఉప సర్పంచి పాములపాటి నరసయ్య, టీడీపీ నాయకులు ఎన్‌సి మాల కొండయ్య, ఎం.వెంకట కొండయ్య, బండారు మల్లికార్జున్, పఠాన్ నాయబ్‌రసూల్, బత్తుల శ్రీను, నాగిని వెంకటేశ్వర్లు, పఠాన్ ఖాజా, రాజు, ఖాజావలి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని పొదలకుంట పల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌కు యువకుని మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మారంరెడ్డి బాబుల్‌రెడ్డి (22) పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు పోవడంతో ఫీజు వేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. మృతునికి తల్లిదండ్రులు, ఇద్దరు సోదరులు ఉన్నారు.

జగన్ రక్త చరిత్ర తేట తెల్లం

విశాలాంధ్ర-వెలిగండ్ల : జగన్ నరకాసుర చరిత్ర తేటతెల్లమైందని మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో జగన్ నరకాసుర చరిత్ర, ఇదేం కర్మ మన రాష్ట్రనికి అనే కార్యక్రమం పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత బాబాయిని హత్యగావించిన వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ తన ప్రధాన నిందితులతో పాటు జగన్ హస్తం కూడా ఉన్నట్లు తేటతెల్లమవుతుందని, రాష్ట్రం పరువు నట్టేటలో కలిసిందని ఇటువంటి చరిత్ర కలిగిన నాయకులను మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం దౌర్భాగ్యమని అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి భాగంగా 21 పంచాయతీలలో 52 రోజులపాటు 5430 కుటుంబాలను ప్రత్యక్షంగా కలిసి టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉగ్ర నరసింహారెడ్డిని 2024లో గెలిపించాలని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు యద్దనపూడి సాల్మన్ రాజ్, కొండు భాస్కర్ రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి మిడిల్‌గా కాశయ్య టి వెంకట సుబ్బారెడ్డి, కీసర రమణారెడ్డి, బొబ్బ భూపాల్ రెడ్డి, దారెడ్డి సుబ్బారెడ్డి, ఆవుల మాల కొండారెడ్డి, గొరిగే సుబ్రహ్మణ్యం, బొప్పరాజు లక్ష్మీ నారాయణ, పోకల పుల్లారెడ్డి, ఎస్సీ సెల్ గోన వెంకటయ్య, కామిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర రక్త చరిత్ర పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జగనాసుర రక్త చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, పగడాల శ్రీరాములురెడ్డి, గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, దారా నారాయణ, యక్కంటి నారాయణరెడ్డి, పోలిరెడ్డి, తాతిరెడ్డి బాల వెంకట నారాయణ, గంటా బాలగురవారెడ్డి, గాయం రామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, సలికినీడి రాజేష్, కృపయా, కాటినేని బ్రహ్మయ్య, తిరుమల, పూడి గురవయ్, గాయం ప్రతాపరెడ్డి, గంటా హరినాథరెడ్డి, సుంకి శాలరీగన్, షేక్ జిలాని, చిన్నం రాజు నరసరాజు మరియు మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకులు

సైక్లింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలు

విశాలాంధ్ర-మార్కాపురం : శరీరంలోని అధిక కొవ్వుని, అధిక కేలరీలను కరిగించడానికి, బిపి, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి జబ్బుల నివారణకు, మానసిక ఒత్తిడిని దూరం చేసి మనసును ఉల్లాసంగా ఉండడానికి సైక్లింగ్ ఎంతగానో దోహద పడుతుందని మార్కాపురం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రాహుల్ తెలిపారు. ప్రతి నెల 14వ తారీఖున నిర్వహించే హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా ఈ ఫిబ్రవరి నెలలో "ఆరోగ్యం కొరకు సైక్లింగ్" అనే నినాదంతో మార్కాపురం పట్టణంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో 'సైకిల్ ర్యాలీ' నిర్వహించినట్టు ఆయన తెలిపారు. సైక్లింగ్ అనేది ఒక మంచి వ్యాయామమని, ప్రతి రోజు ఒక గంట పాటు సైకిల్ తొక్కడం ద్వారా 400 నుంచి 750 క్యాలరీలు కరిగించవచ్చని అరవింద ఘోష్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. రాజశేఖర్ తెలిపారు. సైక్లింగ్ ద్వారా శారీరక రుగ్మతలైన బీపీ, క్యాన్సర్ వంటి రుగ్మతలను దూరం చేయడంతో పాటుగా క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం ద్వారా శరీరంలోఎండార్ఫిన్లు విడుదలై మానసిక ప్రశాంతతకు, నిద్రకు దోహదపడతాయని స్లేట్ వర్కర్స్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ దీపిక మంజూష తెలిపారు. సైకిల్ ర్యాలీలు మరియు సైక్లోథాన్ నిర్వహించడం ద్వారా సైకిల్ తొక్కడం వలన కలిగే ప్రయోజనాల గురించి విరివిగా ఆరోగ్య అవగాహనా కార్య క్రమాలు చేపట్టనున్నట్లు మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ బి. శ్రీకాంత్ తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు సైక్లింగ్ వలన కలిగే ప్రయోజనాల గురించి మరియు క్యాన్సర్ గురించి ఏఎన్ఎంలు మరియు ఆషా కార్యకర్తలు అవగాహన కల్పిస్తారని మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఆర్. నాగేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సైకిల్ ర్యాలీలో పట్టణ మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆషా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో దారపనేని

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ భద్రాచలం, కొత్తగూడెం, విజయవాడ, ప్రాంతాలలో అనేక హోటల్స్ నిర్వహిస్తూ భద్రాచలం శ్రీ రాములవారి సన్నిధిలో 25 సంవత్సరాలుగా హోటల్స్ నిర్వహిస్తూ వచ్చిన భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ రాములవారి సన్నిధిలో 25 సంవత్సరాలు సిల్వర్ జూబ్లీ చేసుకుంటున్న సందర్భంగా విజయవాడలోని మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఎంతో ఆత్మీయు డైన కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌ను మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ ఘనంగా స్వామివారి చిత్రపటంతో, దుశ్శాలువతో సన్మానించారు. నగర ప్రముఖులు, విద్యా సంస్థ అధినేతలు, వ్యాపారస్తులు, సామినేని ఉదయభాను (జగ్గయ్యపేట) కోనేరు కోనప్ప (కాగజనగర్) కంచర్ల చంద్రశేఖర్ కొత్తగూడెం జడ్పీ వైస్ చైర్మన్, భాష్యం రామకృష్ణ భాష్యం విద్యాసంస్థలు గుంటూరు, గొల్లపూడి వీరేంద్ర చౌదరి, త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత, జేవీఎస్ చౌదరి జేవీఎస్ శ్రీ చైతన్య కాలేజ్ అధినేత, మలినేని రాజయ్య, గేట్వే హెూటల్స్ అధినేత రాజేష్ కెఎల్ఎమ్ మాల్స్ అధినేత, చందా శ్రీనివాస్ వస్త్ర సాగర్ ఎండి, యలమంచిలి శ్రీనివాస్, ప్రతాప్ ఇండస్ట్రీస్ ఎండి అతిరథ మహా రథులు పాల్గొని కాకొల్లు నాగేశ్వరరావు హోటల్స్ నిర్వహించడంలో ఎంతో ప్రావీణ్యంతో వినియోగదారులకు సేవలు అందిస్తూ సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్నారంటే వినియోగ దారులకు ఆయన ఎంత సర్వీస్‌ను అందిస్తున్నారో అర్థమవు తుందని పలువురు ప్రశంసించారు.

దేవకి వెంకటేశ్వర్లును సన్మానించిన సిమెంట్ అండ్ ఐరన్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని సిమెంట్, ఐరన్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మంగళవారం దేవకి వెంకటేశ్వర్లు స్వగృహంలో ఘనంగా సన్మానించారు. వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సభ్యులందరూ కలిసి దేవకి వెంకటే శ్వర్లును మిఠాయిలు తినిపిస్తూ పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి మరెన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని కోరు కున్నట్లు తెలిపారు. శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం అధ్యక్షులు గోనుగుంట్ల పవన్ కుమార్, వేమా సత్య నారాయణ, ఎం.కృష్ణ, కోటా శ్రీనివాసులు, ఉండేల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై ప్రత్యేక అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారినిలు వి జ్యోతి, ఎం జాస్మిన్‌లు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ సెంటర్ వరకు క్యాన్సర్ పై ప్లకార్డులు పట్టుకొని విద్యార్థులతో సైకిల్‌తో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారినిలు మాట్లాడుతూ ఎవరికైనా క్యాన్సర్ లక్షణాలు ఉంటే ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించుకోవచ్చు అన్నారు. అసంక్రాక మిక వ్యాధులైన రక్త పోటు, మధుమేహం, థైరాయిడ్, మానసిక ఒత్తిడి మొదలగు వ్యాధులను గుర్తించి వివరించడమైనది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పి నారాయణ రావు, హెల్త్ విజిటర్ వి కన్యాకుమారి, రత్న కుమారి, ఫార్మసిస్ట్ యుగంధర్, ల్యాబ్ టెక్నీషియన్ నాగార్జున, సీనియర్ అసిస్టెంట్ ప్రభుదాసు, పాలే పోగు డగ్లస్, సురేంద్ర సాగర్, ప్రభావతి, స్మైలీ, స్వప్న, అంకమ్మరావు, ప్రేమానిధి, రాముడు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బీజామృతంతో విత్తన శుద్ధి

- నారు శుద్ధితో తెగుళ్ల నివారణ

విశాలాంధ్ర-తాళ్లూరు : బీజామృతంతో విత్తన శుద్ధి, నారు శుద్ధి చేయడం వల్ల తెగుళ్లను నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో క్షేత్ర పర్యటన సందర్భంగా రైతులకు బీజామృతంతో విత్తన శుద్ధి, నారు శుద్ధి ఏ విధంగా చేయాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెగుళ్ల నివారణకు ముందస్తు చర్యగా రైతులు బీజామృతంతో విత్తన శుద్ధి, నారు శుద్ధి చేయడం వల్ల నేల నుండి విత్తనాల నుండి వ్యాపించే అన్ని రకాల తెగుళ్లను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. విత్తనాలు వేయడానికి ముందు బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు. రైతులు సాధారణంగా విత్తనాలు శుద్ధి చేసి ఉంటాయని భావించి వాటిని అదేవిధంగా ఉపయోగించడం వల్ల తెగుళ్లు ఎక్కువవుతున్నాయని ఆయన తెలిపారు. బీజామృతంతో విత్తన శుద్ధి, నారు శుద్ధి చేసి ఉపయోగించి నట్లయితే మందులు ఖర్చు తగ్గడంతో పాటు మంచి పంట దిగుబడిని పొంది అధిక ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సాగు మండల ఇన్చార్జ్ నరసింహులు, ఐసిఆర్ పోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా 'నాగభైరవ' వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : నాగభైరవ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను స్థానిక అంబేద్కర్ భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభకు నాగభైరవ విద్యాసంస్థల అధినేత నాగభైరవ వీరబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్పీ నాగరాజు, గోరిపాటి శ్రీనివాసరావు, విన్నుకోట శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి తల్లితండ్రులకు, విద్యాసంస్థకు మంచిపేరు తేవాలన్నారు. ఉత్తమ విద్యను అందించటంలో నాగభైరవ ముందంజలో ఉంటుందన్నారు. విద్యాసంస్థల అధినేత నాగభైరవ వీరబాబు మాట్లాడుతూ జిల్లాలో మొదటి నుండి ఇంటర్‌లో స్టేట్ ర్యాంకులు సాధిస్తున్న సంస్థ అన్నారు. ఇటీవల విడుదలైన జెఇఇ మెయిన్స్‌లో తమ విద్యాసంస్థల విద్యార్థులు 8 మంది సీట్లు సాధించారన్నారు. తమకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ చేతుల మీదుగా 8 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముందుగా ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు కార్యాక్రమాన్ని నృత్యాలతో, పాటలతో, డైలాగులతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్, ఎలిజిబెత్, ఫణి, ఐశ్వర్య,శిరీష తదితరులు పాల్గొన్నారు.

జనాదరణ ఓర్వలేకే లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు

విశాలాంధ్ర-మర్రిపూడి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన పాదయాత్రకు ప్రజలు ఇస్తున్న మద్దతు ఆదరణ చూసి ఓర్వలేక వైయస్సార్ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని ఎమ్మెల్యే డోలా బాల వీరాంజ నేయులు అన్నారు. మరిపూడి మండలంలో మంగళవారం టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. గత టిడిపి పాలనలో ఈ విధంగా వ్యవహరించి ఉంటే దిగవంత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, ప్రస్తుత సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. ఈ నెల 20వ తేదీ తేదీ నుండి మండలంలో చేపట్టనున్న ఇదేం కర్మ కార్యక్రమంపై స్థానిక నాయకులతో చర్చలు నిర్వహించారు. వైకాపా అరాచక పాలనసాగిస్తుందన్నారు. ధరలు చార్జీలు పన్నులు పెరిగి సామాన్య ప్రజలు బ్రతకలేని స్థితి జగన్ పాలనలో ఏర్పడిం దన్నారు. అసత్య ప్రచారాన్ని పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు నరసారెడ్డి, జెడ్పిటిసి మాజీ సభ్యులు నరసింహారావు, వై శ్రీనివాసులు, వీరనారాయణ, దాసు పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారిపై ఎలుగుబంటి దాడి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం :

యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని పెద్దమ్మ బేస్ క్యాంప్‌లో విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ బేస్ క్యాంప్ ప్రొటెక్షన్ వాచర్ బసవయ్యపై ఎలుగుబంటి దాడి చేసింది. సోమవారం సాయంత్రం దద్దనాల సమీపంలో విధులు నిర్వహిస్తుండగా వెనక నుంచి ఎలుగుబంటి దాడి చేయడంతో బసవయ్యకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ సిబ్బంది బసవయ్యను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి మసీదు సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, బడిని శుభ్రం ఉంచుకోవాలని చేతులు శుభ్రం కడుక్కొని బోజనం చేయాలని అన్నారు. అంటువ్యాధుల ప్రబలకుండా కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. సిహెచ్ఓ వెంకటేశ్వర్లు క్యాన్సర్ పై అవగాహన కలిగిస్తున్న జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జగనాసుర రక్త చరిత్ర పుస్తకం ఆవిష్కరణ

పువ్వాడి, బీఎంసీ

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో పాలన దుర్మార్గంగా సాగుతుందని, ప్రశ్నించే వారి గొంతులను పోలీసులు చేత నొక్కిస్తున్నారని టిడిపి మండలాధ్యక్షుడలు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరిలు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక శేష్ మహల్ థియేటర్లో జరిగిన టిడిపి కార్యకర్తల సమావేశంలో జగనా సుర రక్త చరిత్ర పుస్తకమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక రోజు కేసులు నమోదు చేయిస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు నారావారి రక్తచరిత్ర అంటూ అబూత కల్పనాలతో ప్రజలకు భ్రమలు కలిగించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్యకు కారుకులయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు నిజాలు తెలియజేసేందుకు తెలుగుదేశం పార్టీ జగనా సుర రక్త చరిత్ర పుస్తకంను రూపొందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, యారవ ప్రసాద్‌రెడ్డి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, షేక్ కాజా రహమతుల్లా, ఇర్రి కోటిరెడ్డి, గుంటుపల్లి శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి, షేక్ గౌస్ బాషా, ఆర్ఆర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కాలువపై పర్యటించిన సీఈ మురళినాథరెడ్డి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక నాగార్జునసాగర్ కాలువపై గుంటూరు సిఏ మురళినాథరెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పిటిసి నుసం వెంకట నాగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వారితో కాలువ కట్టకు విరుప్రొక్కల చర్ల చెట్టు పెరిగి రహదారి ఇబ్బందులుగా ఉన్నదని చిల్ల చెట్లు తొలగించి గుంటలను మట్టితో పూడ్చి మండలంలోని అన్ని గ్రామాలకు అను సంధానంగా ఉందని కోరగా ఎన్ఎస్పిలో కాలువల మరమ్మ తులకు నిధులు లేవని ఎన్ఆర్ఈజీఎస్ పెట్టుకుని బాగా చేయించుకోవాలని సూచించారు. అలాగే కురిచేడులో సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర ఆశలకు స్థలము లేక అద్దె భవనాలలో ఉంటున్నారని మీ పరిధిలో గల స్థలమును కేటాయించిన కోరిక కలెక్టర్ ఆదేస్తే ఇస్తామని తెలిపారు. వీరి వెంట వెంకటరాజు, ఎస్వీ లక్ష్మిరెడ్డి, దర్శి డిఈ అక్బర్ బాషా, జేఈ ప్రసన్నకుమార్, కేశవరావు, డిఈ విజయలక్ష్మి, దర్శి జేఈఈ హేమంత్ కుమార్ విజయరత్నం గ్రామ సర్పంచి కేసనపల్లి కృష్ణయ్య ఉన్నారు.

జ్వాలాముఖి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక హోమాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో గల శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళ వారం ఆలయ ప్రధాన పూజారి రమణయ్య పంతులు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక హెూమాలు నిర్వ హించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మాధవస్వామి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ పులి అంజిరెడ్డి భార్య వెంకటరాజ్యం సింహ వాహనాన్ని, గ్రామానికి చెందిన అమెరికన్ పబ్లిక్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ పులి వెంకటేశ్వరరెడ్డి భార్య శిరీష త్రిశూలం, గ్రామానికి చెందిన గ్రంథపల్లి దశరథ రామయ్య భార్య కౌసల్య చిన్న బలిపీఠం లాంటి వస్తువులను దేవాలయానికి బహు కరించారు. వాటిని కూడా దేవాలయంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

సైకిల్ వ్యాయామంతో ప్రయోజనాలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రకాశం భవనం నుండి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిణి మంగళవారం జండా ఊపి ర్యాలీని ప్రాంభించారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి నెల ఒక ప్రోగ్రాం ఉంటుందని తెలియచేసారు. ఫిబ్రవరి నెలలో క్యాన్సర్ మీద అవహగాహన ర్యాలీ నిర్వహి ంచటం జరిగినది. ఈ కార్యక్రమంలోభాగముగా

ఆరోగ్యకరమైన శరీర బరువు

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా శరీర బరువు నియంత్రించవచ్చు. తద్వారా అదనపు కేలరీలు ఖర్చు చేయవచ్చు మరియు కండరాలను నిర్మించడానికి మరియు బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది

రోజు ఒత్తిడి నుండి బయటపడేందుకు వ్యాయామం సరైన మార్గం. ప్రేరిత ఎండార్ఫిన్లు మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి. మునుపెన్నడూ లేనంతగా మీకు మరింత ఆనందదాయకంగా ఉండటానికి సహాయం చేస్తుంది.

రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది

ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి సహాయ పడుతుంది, తద్వారా భవిష్యత్తులో గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది.

ఉత్సాహంగా/ఉత్సాహంగా ఉంచడానికి

కొన్నిసార్లు మనం చాలా త్వరగా అలసిపోయి, నీరసంగా అనిపించవచ్చు. సైక్లింగ్ శారీరకంగా దృఢంగా ఉండటమే కాదు, చేయడం ద్వారా కూడా ఉల్లాసంగా ఉంటారు. మరియు దీర్ఘకాలిక ఒత్తిడిని నివారిస్తుంది.

ఎక్కువ కేలరీలు బర్న్ చేయండి

సగటున, సైక్లింగ్ గంటకు 450 నుండి 750 కేలరీలు బర్న్ చేస్తుంది. ఇది మీ శరీర బరువు, సైక్లింగ్ వేగం మరియు సమయం మీద ఆధారపడి ఉంటుంది.

క్యాన్సర్‌ను ఓడించడంలో సహాయపడండి

ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా పాల్గొని క్యాన్సర్ వ్యాధులను నివారించవచ్చు. పరిశోధనకు మద్దతు ఇద్దాం మరియు క్యాన్స ర్ను అంతం చేయడంలో సహాయం చేద్దాం. జేమ్స్ గల్లఘర్ బీబీసీ సైకిల్ తొక్కడం వల్ల కలిగే వారి అధ్యయనం ప్రకారం ధూమపానం వల్ల 41 శాతం మరణాల ప్రమాదం, 45 శాతం క్యాన్సర్ సంబంధిత మరణాల ప్రమాదం, మరియు గుండె జబ్బుల నుండి 46 శాతం మరణాలు నివారించ బడతాయి. అని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్ రాజ్యలక్ష్మి తెలియచేసినారు. ఈ ఈ ర్యాలీలో డాక్టర్ సురేష్ కుమార్ డి.టి.సి.ఓ, డాక్టర్ మాధవీలత ఉప వైద్య అధికారి, డాక్టర్ భాగీరథి యన్.సి.డి. నోడల్ అధికారి, డాక్టర్ టి.వాణిశ్రీ, డి.పి.యమ్.ఓ, డాక్టర్ శ్రీవాణి, యు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్య అధికారులు, జిల్లా అధికారులు జ్ఞానశ్రీ డి.యమ్.ఓ, ఏ.యాన్.యమ్స్, ఆషాలు పాల్గొన్నారు.

ఎల్.సి రమణారెడ్డికి మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర-తాళ్లూరు : తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏపీటీఎఫ్ మద్దతు పలికిన ఎల్‌సి రమణారెడ్డికి మద్దతుగా మంగళవారం ఏపీటీఎఫ్ జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొద్దికూరపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని ఇతర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మండల కేంద్రమైన తాళ్లూరులోని కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై ఎల్సీ రమణారెడ్డికి మద్దతు పలకాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా, ఉపాధ్యాయులు, మేధావుల కొరకు కృషి చేయాలంటే రమణారెడ్డికి మద్దతు పలకాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కొమ్మినేని శేషు, రంగారావు, నాగేశ్వరరావు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాలకొండయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పాతూరులో ఇటీవల గుండెపోటుతో మరణించిన మట్టి మాలకొండయ్య కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. మాలకొండయ్య కుటుంబానికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైఎస్ఆర్ బీమా పథకం కింద మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు అందజేసి భీమా నగదును నామినీకి త్వరలో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు దాసరి పద్మ, సయ్యద్ రిజ్వానా ఖలాక్ దావత్, దాసరి మురళి, సాని కొమ్ము రంగనాయకుల రెడ్డి, సచివాలయ సిబ్బంది వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గడపగడపలో ఆప్యాయత

ప్రజా ప్రతినిధులకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర-కనిగిరి : వైసీపీ ప్రభుత్వం చేపట్టిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ రెండవ సచివాలయం పరిధిలోని చింతలపాలెం గ్రామం ఎస్సీ పాలెంలో ప్రజా ప్రతినిధులకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం దక్కింది. ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశంకు ఒకటో వార్డు కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, పాపసాని కృష్ణారెడ్డి, చంద్రమౌళి, శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం అధ్యక్షులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కసిరెడ్డి రామ చంద్రారెడ్డి, నలబాల రత్తమ్మ, మాలే యోగి రెడ్డి అపూర్వంగా మేళతాళాలతో స్వాగతం పలికి పూలదండలు, శాలువలలు వేసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు గ్రామంలో ప్రతి ఇల్లు తిరుగుతూ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. గ్రామంలోని మౌలిక వసతులు సరిగా లేవని ఫిర్యాదు చేయడంతో మున్సిపాలిటీ అధికారులకు సత్వరమే వాటిని పరిష్కరిం చాలన్నారు. ఎమ్మెల్యే బుర్ర మధుసూదనాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు.

మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యేగా తనను అవకాశమే ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ బోర్డు సభ్యులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ సానికొమ్ము రంగనాయకులరెడ్డి, ప్రకాశం, భారతి, రాష్ట్ర వైసీపీ నాయకులు పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కనిగిరి మండల వైసీపీ కన్వీనర్ సంగు సుబ్బారెడ్డి, కనిగిరి మున్సిపాలిటీ బీసీ సెల్ కన్వీనర్ కంటూ గురవయ్య, పెన్నా పెద్ద నాగయ్య, తోటమాలకొండారెడ్డి, తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, పెన్నా ఏడుకొండలు సుబ్బయ్య, పల్లున రెడ్డి, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, ఖాజా, సర్పంచ్ నాగేంద్ర,దాసరిపల్లి సర్పంచ్ ఖవనా కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దోర్నాల ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని పరిశీలించిన ఎండీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దోర్నాలలో త్వరలోనే ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామని సిఎండి ద్వారక తిరుమలరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన దోర్నాలలోని బస్టాండు స్థలాన్ని పరిశీలించారు. బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. స్థలాన్ని పరిశీలించి దాదాపు ఒక ఎకరా స్థలంలో బస్టాండ్ నిర్మాణం త్వరగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బస్సులలో ప్రయాణం సురక్షితమైనదని, అలాగే శ్రీశైలం వెళ్లే భక్తుల కోసం ముందుగానే ఏపీఎస్ఆర్టీసీ ద్వారా స్పర్శ దర్శన టికెట్లను అందు బాటులోకి తీసుకువచ్చినట్టు తెలియ జేశారు. శ్రీశైలం భక్తుల కోసం రోజుకు 1075 టికెట్లను ఆర్ లోనే అందు బాటులో ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. బస్సు టికెట్ రిజర్వేషన్ చేసుకున్న వారు టికెట్‌తో పాటు శ్రీశైలం దసరా టికెట్లను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులు టికెట్ బుక్ చేసుకోవడంతో పాటు, శ్రీశైలం దేవస్థానం స్పర్శ దర్శనంటికెట్లు కూడా బుక్ చేసుకోవచ్చని. తెలియ జేశారు. బస్సు దర్శన 300, అతి శీఘ్ర దర్శనం 500, టికెట్లను అందు బాటులో ఉంటాయని తెలియజేశారు. అలాగే ఆధ్యాత్మిక కేంద్రాలలో ద్వారక తిరుమల, శ్రీకాళహస్తి సింహాచల టికెట్లను దేవదాయ శాఖతో సంప్రదించి ఆ టికెట్లు కూడా అందుబాటులో తీసుక వచ్చేందుకు కృషి చేస్తామని తెలియ జేశారు. కనుక ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం. చేసుకోవాలని తెలియ జేశారు. ఇలా టికెట్లు వలన ఆర్టీసీకి దేవదాయ శాఖకు ఆదాయం వస్తుందని తెలియజేశారు. శ్రీశైలం వెళ్లే ప్రయాణి కుల కోసం బస్సు లలో టికెట్లు రేట్లు పెంచలేదని, పాత రెట్లే అందుబాటులో ఉంచామని తెలియ జేశారు. దోర్నాలకు చెందిన తంగిరాల రాంరెడ్డి ఎండి తిరుమల రావుదృష్టికి, దోర్నాల నుండి హైదరాబాదుకు బస్సు వేయాలని అడగగా బస్సు వేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే నలుమూలల ప్రాంతాల నుంచి శ్రీశైలం వెళ్లేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కనుక దోర్నాలలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన ద ృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించి బస్టాండ్ నిర్మాణాన్ని పరిశీలించినందుకే రావటం జరిగిందని, అలాగే బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టేందుకు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈడి ఆదం సాహెబ్, ఆర్ ఎం సుధాకర్, మార్కాపురం డిపో మేనేజర్ నర్సింలు, గంట గురువారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి కొండపై వెలసిన శ్రీ విజయ మార్కండేశ్వరి శివాలయంలో త్వరలో జరగనున్న మహా శివరాత్రి పండగ పురస్కరించుకొని ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ కమీషనర్ డివిఎస్ నారాయణరావు, ఆలయ చైర్మన్ గొంట్ల మల్లికార్జునరావు పరిశీలించారు. శివాలయం ఆలయ పరిసర ప్రాంతం శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ యూత్ సెక్రటరీ సంగరాజు సాయి మనోజ్ , మున్సిపల్ వార్డ్ మెంబెర్ పులి విజయలక్ష్మి,శ్రీను ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు బదిలీలకు అవకాశం కల్పించండి



విశాలాంధ్ర-గుంటూరు : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు వెంటనే ట్రాన్స్‌ఫర్స్‌కు అవకాశం కల్పిం చాలని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసి యేషన్ రాష్ట్ర నాయకులు కోరారు. అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కాకర్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు, అదనపు ప్రధాన కార్యదర్శి బీఆర్ఆర్ కిషోర్‌లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డిని మంగళవారం కలిశారు. ఈ నెల 16వ తేదీన వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల శాఖ సంబంధిత మీటింగ్ జరగనున్న నేపథ్యంలో గ్రామ, వార్డు సచివా లయ అన్ని రకాల ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని ప్రధాన కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారంలో తాము సేకరించిన ట్రాన్స్‌ఫర్స్ గూగుల్ ఫారం డేటాను కూడా సబ్మిట్ చేయడం జరిగిందన్నారు. సాధారణ ట్రాన్స్‌ఫర్స్‌కి వీలుకాని పక్షంలో డిస్ట్రిక్ ట్రాన్స్‌ఫర్స్‌నైనా వీలైనంత తొందరగా జరిపించాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యో గులందరికీ సర్వీస్ రూల్స్ ఫ్రేమ్ చేసి ప్రమో షన్ ఛానల్ స్పష్టంగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని రకాల లీవ్స్‌ను డేట్ అఫ్ జాయినింగ్ నుంచి హెచ్ఆర్ ఎంఎస్ లాగిన్‌లో జత చేయాలన్నారు. సానుకూ లంగా స్పందించిన ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

ఇస్రో ప్రయోగం విజయవంతం హర్షణీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)నిర్వహించిన ప్రయోగం విజయవంతం కావటంతో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ విషయంలో అది రెండు దశాబ్దాలుగా కంటున్న కలలు సార్థకమయ్యాయని, గొప్ప విజయం సాధించిన శాస్త్రవేత్తలకు అవగాహన సంస్థ అభినందనలు తెలియజేస్తున్నట్టు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏడాది అగస్టులో ఎస్ఎస్ఎల్‌వి-డి1 ప్రయోగం విఫలమైన తరువాత రెండవ ప్రయత్నంలో ఇస్రో విజయవంత మైనందుకు ప్రపంచం మొత్తం అభినంది స్తుందన్నారు. రాబోయే దశాబ్ధ కాలంలో చిన్న ఉపగ్రహాల మార్కెట్ బాగా పెరుగుతుందన్న అంచనాల నేపథ్యంలో ఈ ప్రయోగంతో ఇస్రో ఆ మార్కెట్‌లోకి సగర్వంగా ప్రవేశించగలిగిందన్నారు.